క్లుప్తంగా

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



సాక్షి నెట్‌వర్క్: ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచారు. పేదలకు పండ్లు పంపిణీ, రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేశారు.

సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ



నెహ్రూసెంటర్: సెప్టెంబర్ 17 విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ నుంచి సాయుధ పోరాట స్ఫూర్తి స్థూపం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించి, అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథిరెడ్డి, సీపీఐ మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథిరెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.

నైపుణ్యం సాధించాలి

డోర్నకల్: మహిళలు చేతి వృత్తుల్లో నైపుణ్యం సాధించి కుటుంబ ఆదాయం పెంచుకోవాలని తహసీల్దార్ ఇమ్మానియల్ తెలిపారు. స్థానిక సుభాష్‌వీధిలో కల్వరీ పీస్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మగ్గంపనితోపాటు ఫైబర్ ఆర్టికల్స్ స్కిల్ డెవలప్‌మెంట్‌పై రెండు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 40మంది మహిళలు, యువతలకు బుధవారం తహసీల్దార్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ చంద్రమౌళి, ఎస్సై గద్దం ఉమ, కల్వరీ పీస్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కేఎం శైలజ, కార్యదర్శి రాంబాబు, డేవిడ్ పాల్గొన్నారు.

ఐఈసీ జనరల్ సమావేశానికి ఆహ్వానం



మహబూబాబాద్ అర్బన్: ఢిల్లీలో ఈనెల 17నుంచి 19 వరకు జరగనున్న 89వ ఇంటర్నేషనల్ ఎలక్ట్రో టెక్నికల్ కమిషన్ (ఐఈసీ) జనరల్ సమావేశానికి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఫిజిక్స్ ఉపాధ్యాయుడు కేదాస్ వాసుదేవ్ ఎంపికయ్యారు.

ఆపదలో అండగా పోలీసులు



బయ్యారం: ఆసుపత్రిలో ఆపదలో ఉన్న క్షతగాత్రులకు పోలీసులు అండగా నిలిచారు. ఏ అవసరం కోసం అయితే వెళ్తూ ప్రమాదానికి గురయ్యారో వారికి ఆ అవసరంను తీర్చి పోలీసులు శభాష్ అనిపించుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గురిమెళ్లకు చెందిన రైతులు యూరియా కోసం వెళ్తూ ఆటో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. దీంతో ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై తిరుపతి ఉప్పలపాడులోని స్టాక్‌పాయింట్ నుంచి రైతుల యూరియా బస్తాలు గురిమెళ్ల తీసుకెళ్లి ఒక్కొక్కరికి ఒకటి చొప్పున ఇంటి వద్ద కుటుంబ సభ్యులకు అందించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన పోలీసులను పలువురు మెచ్చుకుంటున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్‌లో విధులు నిర్వహిస్తున్న డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గిరిజన శాఖ జిల్లా అధికారి గుగులోతు దేశిరాం నాయక్‌ను హాస్టల్ వర్కర్లు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజు, మహేష్, అక్బర్, నాగరాజు, నర్సింగ్, రమేష్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

వరిపంట పరిశీలన

మహబూబాబాద్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గరం శివారు బోడతండాకు చెందిన రైతు బోడ రాంసింగ్ సాగుచేసి, నష్టపోయిన వరిపంటను మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి బుధవారం సందర్శించి, పరిశీలించారు.

పాలాభిషేకం

కురవి: రైతులకు యూరియా సక్రమంగా అందేలా జిల్లా వ్యాప్తంగా తనదైన శైలిలో పనిచేస్తూ రైతులకు యూరియా అందేలా చర్యలు చేపట్టిన జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ చిత్రపటానికి మండలంలోని మోద్గులగూడెంలో బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బస్వ మణి, వల్లపు నరేష్, అనబత్తుల సురేష్, హనుమాన్, ఉపేందర్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాయాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవం అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. నాటి సాయుధ పోరాటంలో ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని, దానికి గుర్తుగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తుందని తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



మరిపెడ: మున్సిపాలిటీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే రామచంద్రునాయక్



మహబూబాబాద్: జాతీయ జెండా ఎగురవేస్తున్న కమిషనర్ రాజేశ్వర్



మహబూబాబాద్ అర్బన్: జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం



డోర్నకల్ తహసీల్దార్ కార్యాలయంలో..



తొర్రూరు ప్రభుత్వ ఆస్పత్రిలో..



గార్ల ఎంపీడీఓ కార్యాలయంలో..



బయ్యారంలో..



కురవిలో..

బానిస బతుకుల కన్నీళ్లకి విమోచనం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ ప్రజలకు నిజాం కబంధహస్తాల నుంచి బానిస బతుకుల కన్నీళ్లకి విమోచనం లభించిన రోజుని సెప్టెంబర్ 17వ తేదీ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ విమోచ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అమరవీరులకు పూలమాల వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రధాని మోదీ జన్మదినం పురస్కరించుకొని రక్త దానంశిబిరం నిర్వహించారు. కర్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్‌గౌడ్, చీకటి మహేష్‌గౌడ్, రాష్ట్ర నాయకులు ఒద్దిరాజు రామచంద్రరావు, శ్యామ్‌సుందర్‌శర్మ, జిల్లా నాయకులు మదన్‌లాల్, వెంకన్న పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

సమరయోధుల కుటుంబాలకు సన్మానం

డోర్నకల్: మండంలోని పెరుమాళ్లసంకీస గ్రామంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సాయుధ పోరాట యోధుల కుటుంబాలను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గుగులోత్ శంకర్‌నాయక్, అశోక్, కాపరబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

నెహ్రూసెంటర్: ఈనెల 28వ తేదీన జిల్లా కేంద్రంలో జరగనున్న లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ బానోత్ జగదీశ్వర్‌నాయక్, వైస్ చైర్మన్ గుగులోత్ కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సభ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్న గిరిజన, లంబాడీల మధ్య చిచ్చుపెట్టాలని కుట్రలు చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాలని కోరారు. సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. బోడ రమేష్‌నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన సలహాదారు డాక్టర్ వెంకట్రాములు, ధరావత్ వెంకన్ననాయక్, బోడ లక్ష్మణ్‌నాయక్, రాజ్‌కుమార్‌జాదవ్, గుగులోత్ బీమానాయక్, వీరునాయక్, హాలీయానాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, మధ్యాహ్న భోజనం నాణ్యమైన విద్య అందజేస్తున్నామని డీఈఓ పి.దక్షిణామూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో బుధవారం విద్యార్థులకు టై, బెల్ట్‌లను డీఈఓ అందజేశారు. ఈసందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. వరంగల్‌కు చెందిన మాగంటి రామచంద్రరావు–ఇందిర దంపతుల చిన్న కుమారుడు మాగంటి విజయ చంద్రరావు జ్ఞాపకార్థం టై, బెల్ట్‌లను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏసీజీఈ మందుల శ్రీరాములు, సైన్స్ అధికారి అప్పారావు, పాఠశాల హెచ్ఎం సిరినాయక్, ఉపాధ్యాయులు శరీరామ్, భరత్‌వ్యాస్, మాధవి, ప్రతిభ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



టై, బెల్ట్‌లను అందజేస్తున్న డీఈఓ, తదితరులు

విశ్వకర్మ జయంతి వేడుకలు



మహబూబాబాద్ రూరల్: యజ్ఞం చేస్తున్న భక్తులు



మరిపెడ రూరల్: విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న విశ్వకర్మలు

విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



గూడూరులో..

కండక్టర్‌పై ప్రయాణికురాలి దాడి

మహబూబాబాద్ రూరల్: ఆర్టీసీ బస్సులో తోటి ప్రయాణకులకు సీటు ఇవ్వమని కోరిన మహిళా కండక్టరును ఓ మహిళా ప్రయాణికురాలు బుధవారం సాయంత్రం దాడి చేసింది. పట్టణంలోని తొర్రూరు బస్టాండ్ సెంటర్ నుంచి తొర్రూరు వైపునకు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికురాలు ఒక్కరే ఒక సీటు మొత్తం కూర్చున్నారు. పైగా ఇంకొకరి కోసం సీటును ఆపగా ఈక్రమంలో మహిళా కండక్టర్ అలా సీటు ఆపడం ఎందుకు ఇతర ప్రయాణికులు వచ్చి కూర్చుంటారని అన్నారు. అంతలోనే ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగి మహిళా కండక్టరుపై ప్రయాణికురాలు దాడికి పాల్పడగా ఇరువర్గాలు పోలీస్ స్టేషనుకు వెళ్లి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం.

మండలస్థాయి క్రీడా ఎంపికలు

డోర్నకల్: మండలంలోని చిలుకోడు గ్రామ జెడ్పీ హెచ్‌ఎస్‌లో బుధవారం ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడా ఎంపికలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి నర్సింహమూర్తి, ఎంపీడీఓ శ్రీనివాస నాయక్, సీఐ చంద్రమౌళి, ఎంఈఓ లక్ష్మానాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం వీరభద్రం ఆధ్వర్యంలో అండర్–14, అండర్–17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి మండలస్థాయి ఎంపికలు పూర్తి చేశారు.

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్

గూడూరు: నేటి సమాజంలో చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉన్నత భవిష్యత్ ఉంటుందని ఎంఈఓ జె. రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో బుధవారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ అండర్–17 క్రీడలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు సత్యనారాయణ, అర్జున్‌రావు, ఉపాధ్యాయులు సదాశివ, శ్రీనివాస్, పీఈటీలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వ్యక్తి అదృశ్యంపై విచారణ



డోర్నకల్: కొత్తగూడెంలో వ్యక్తి అదృశ్యంపై విచారణ చేస్తున్నట్లు జీఆర్పీ ఎస్సై సురేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ జియాగూడా సమీపంలోని భరత్‌నగర్‌కు చెందిన మేకల వ్యాపారి కె.రాజశేఖర్ గతనెల 23న మేకలు కొనుగోలు చేసేందుకు కొత్తగూడెం వచ్చి రైల్వే స్టేషన్ సమీపంలో అదృశ్యమైనట్లు తెలిపారు. దీనిపై హైదరాబాద్‌లోని కులుసుంపుర పోలీస్‌స్టేషన్‌లో రాజశేఖర్ తల్లి లక్ష్మి ఫిర్యాదు చేయగా కేసును డోర్నకల్ జీఆర్పీకి బదిలీ చేసినట్లు తెలిపారు.

వైద్యశిబిరం

డోర్నకల్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని చాప్లాతండా, ముల్కలపల్లి గ్రామాల్లో బుధవారం వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు గుగులోత్ దేవిక శంకర్‌నాయక్, మండల అధ్యక్షుడు గణేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు దేవానాయక్ పాల్గొన్నారు.

పామిడి పడగ జాతర

కొత్తగూడ: మండలంలోని వేలుబెల్లి గ్రామంలో ఆదివాసీల ఆరాధ్య దైవం పామిడి పడగ జాతరను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రాచీన కాలం నాటి ఇనుప బాక్సులో దేవుడి వస్తువులు పెట్టి, వాటినే దైవంగా భావించి ప్రతీ ఏడాది ఆదివాసీ పూజారులు పూజలు చేస్తారు.

జాన్ వెస్లీని కలిసిన జర్నలిస్టులు

నెహ్రూసెంటర్: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని జిల్లా దళిత జర్నలిస్టులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బొకేను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో దళిత జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు కట్కూరి ప్రసాద్, కోశాధికారి ఇరుకుళ్ల కిరణ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తిగా పోరాడాలి

మహబూబాబాద్ రూరల్: అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకుసాగటమే మన కర్తవ్యమని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. మహబూబాబాద్ మండలంలోని మల్యాల గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ బుధవారం నిర్వహించారు.

పాఠశాల తనిఖీ

కురవి: సీరోలు మండలం కాంపల్లి జెడ్పీ హైస్కూల్‌ను తహసీల్దార్ పున్నంచందర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదిని, మధ్యాహ్న భోజనం వంటను పరిశీలించారు.

సాయుధ పోరాట వారోత్సవ సభ

కేసముద్రం: మున్సిపాలిటీ కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్‌లో ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, వేల్పుల వెంకన్న, రమేష్, వీరస్వామి పాల్గొన్నారు.

యాదవ సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలి

తొర్రూరు రూరల్: గ్రామాల్లోని యాదవుల సొసైటీలకు ఎన్నికలను నిర్వహించాలని గొర్రె,ల మేకల పెంపకపుదారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో యాకయ్య, కొండ రాము, ఎర్రం రాజు, కొండ ఐలయ్య, బొర స్వామి పాల్గొన్నారు..

జీపీ కార్యాలయానికి తాళం



మహబూబాబాద్ రూరల్: మండలంలోని సండ్రాలగూడెం గ్రామంలో జీపీ కార్యాలయానికి అద్దెకు ఇచ్చిన ఇంటి యజమాని మహమ్మద్ బాబుమియా, అబ్బాస్బీ దంపతులు బుధవారం తాళం వేశారు. నాలుగేళ్లుగా గ్రామపంచాయతీ కార్యాలయానికి చెల్లించాల్సిన అద్దె బకాయి చెల్లించాలంటూ జీపీ కార్యాలయానికి తాళం వేసి నిరసన చేపట్టామని వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ ఇంటి అద్దె బకాయలను చెల్లించాలని ఉన్నతాధికారులను వేడుకున్నారు.

ఒకేచోట రెండు జాతీయ జెండాల ఆవిష్కరణ

కేసముద్రం: ఒకే చోట రెండు జాతీయ జెండాలను ఎగురవేసిన సంఘటన మండలంలోని బోడకుంట తండా ప్రాథమిక పాఠశాలలో బుధవారం చోటుచేసుకుంది. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో హెచ్ఎం యాదగిరి జాతీయ జెండాను ఆవిష్కరించగా, అదే పాఠశాలలోని ఓ గదిలో పీక్లా తండా గ్రామ పంచాయతీ కార్యాలయం ఉండడంతో కార్యదర్శి నివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఇద్దరు వ్యక్తుల అరెస్టు

కురవి: అక్రమ నల్లబెల్లం రవాణ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీరోలు ఎస్సై సంతోష్ బుధవారం తెలిపారు. ఈనెల 12న 34బస్తాల్లో నల్లబెల్లం, రెండు బస్తాల పటిక, నాటుసారాను అక్రమంగా రవాణ చేస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. టిలావత్ రమేష్, గుగులోత్ నరేష్ అనే వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

గడ్డిమందు పిచికారీతో ఎండిన వరి



రాస్తారోకో చేస్తున్న రైతులు

మహబూబాబాద్ రూరల్: వరిపంటలో కలుపు పెరిగిందని గడ్డిమందు పిచికారీ చేయగా వరిపంట మొత్తం ఎండిపోయి నష్టం వాటిల్లిందని ఆరోపిస్తూ బాధిత రైతు, ఇతర రైతులు, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇల్లెందు రోడ్డులో గల శ్రీరాజరాజేశ్వరి ట్రేడర్స్ షాప్ ఎదుట బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, బాధిత కౌలురైతు బోడ రాంసింగ్ మాట్లాడుతూ.. వరిపంటలో కలుపు పెరిగిందని శనిగపురం గ్రామ శివారు బోడతండాకు చెందిన బోడ రాంసింగ్ కలుపు నివారణ కోసం జిల్లా కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరి ట్రేడర్స్ షాపులో గడ్డిమందు కొనుగోలు చేసి తీసుకెళ్లాడన్నారు. ఆ గడ్డిమందు పిచికారీ చేయగా 5ఎకరాల వరిపంట మొత్తం ఎండిపోయినట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై ప్రశాంత్ బాబు రైతులతో మాట్లాడి సముదాయించి విరమింపజేశారు.

బాలల శారీరక అభివృద్ధికి ప్రాధాన్యం



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

గూడూరు: అంగన్‌వాడీ సెంటర్‌లో ముఖ్యంగా బాలల శారీరక అభివృద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలని సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మండలంలోని భూపతిపేట రైతు వేదికలో బుధవారం గూడూరు ఐసీడీఎస్ పరిధిలోని కొత్తగూడు, గంగారం, గూడూరు మండలాలకు చెందిన అంగన్‌వాడీలకు ఇస్తున్న పోషణ్ వీ పడాయి వీ శిక్షణ ముగింపులో ఆమె మాట్లాడారు పోషణ మాసోత్సవం నిర్వహించే బ్యానర్‌ను సీడీపీఓ నీలోఫర్ అజ్మీ ఆవిష్కరించారు. బ్యానర్‌తో ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించారు.

పోషక లోపం అధిగమిస్తేనే ఆరోగ్యం

తొర్రూరు: పోషక లోపం అధిగమిస్తేనే ఆరోగ్యం సాధ్యమని చిన్నారుల సీడీపీఓ కె.కమలాదేవి అన్నారు. తొర్రూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్‌లో రెండోరోజు బుధవారం 'చిన్నారుల పోషణ, సమగ్ర విద్య' అనే అంశంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో ఏసీడీపీఓలు సంకీర్తన, విజయలక్ష్మీ, సూపర్‌వైజర్లు మల్లీశ్వరీ, గౌసియా, జలగం సునీత, శోభ, నాగమణి, కోఆర్డినేటర్ అశోక్ పాల్గొన్నారు.

విమోచనం కాదు.. విద్రోహం



బయ్యారం: అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు



తొర్రూరు: నినాదాలు చేస్తున్న మాస్‌లైన్ నాయకులు

తొర్రూరు: సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి జరిగిన విద్రోహ దినమేనని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పేర్కొంటూ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.

నెహ్రూసెంటర్: సెప్టెంబర్ 17 రైతాంగ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని ఇది ముమ్మాటికి విద్రోహదినమేనని టీపీటీఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి మైన శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో జిల్లా సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

బయ్యారం: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం కాదని విద్రోహదినం అని న్యూడెమోక్రసీ, మాస్‌లైన్ పార్టీల నాయకులు అన్నారు. బయ్యారంలోని తెలంగాణ అమరవీరుల స్మారకస్థూపం వద్ద బుధవారం ఆయా పార్టీల నాయకులు వేర్వేరుగా నివాళులర్పించారు.

కేజీబీవీ బియ్యం బస్తాల పట్టివేత

గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లి శివారు ఇప్పల్‌తండాకు చెందిన ఓ గిరిజనుడి ఇంట్లో బుధవారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి చెందిన సన్నం బియ్యం 10బస్తాలను పట్టుకున్నట్లు పోలీసులు, రెవెన్యూ అధికారులు తెలిపారు. వివరాల ప్రకారం.. బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయానికి, కొత్తగూడ మండల కేంద్రంలోని సివిల్ సప్లయ్ కార్యాలయం నుంచి 70బస్తాల సన్నం బియ్యం కోసం, ఇప్పల్‌తండాకు చెందిన ఓ వ్యక్తి తన ట్రాక్టర్‌తో వెళ్లి కేజీబీవీకి తీసుకొచ్చాడు. అందులో 60 బస్తాలు గురుకులంలో దింపి, మరో 10బస్తాలను గురుకుల ప్రిన్సిపాల్ ఆదేశం మేరకు తన ఇంటికి తరలించి, తండాలో మరొకరి ఇంట్లో నిల్వ చేశాడు. ఇది గుర్తించిన కొందరు వెంటనే పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న వారు ఆ ఇంటి యజమానిని అడగ్గా, ట్రాక్టర్ కిరాయి కింద ఇచ్చారని దాటవేస్తూ తెలిపాడు. దీంతో ఆర్ఐ షబనాబేగం ఆ బస్తాలను తహసీల్దార్ ఆదేశం మేరకు ఏపూరు రేషన్ డీలర్‌కు అప్పగించి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



పట్టుకున్న బియ్యం బస్తాలు

గుడుంబా స్థావరాలపై దాడులు



దాడులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

గార్ల: మండలంలోని పలు గ్రామాల్లో కాపుసారా స్థావరాలపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించి ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐలు సీహెచ్.నాగేశ్వరరావు, సీహెచ్ నీరజ బుధవారం వెల్లడించారు. మండలంలోని సీతంపేట, బాలాజీతండా, శేరిపురం, తిర్లాపురం, మర్రిగూడెం గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్, జిల్లా ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 700 లీటర్ల బెల్లంపానకం, 23 లీటర్ల కాపుసారాను పట్టుకున్నారు. ఇట్టి దాడుల్లో ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు చంద్రశేఖర్, మౌనిక, ఆర్.కిరీటి, హెడ్‌కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్లు వెంకటనర్సయ్య, వెంకటరమణ, శ్రీను, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
ఐ. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646